## అవినీతికి తావులేనిది సిపిఐ


2 లో


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 10 డిసెంబరు, 2025 | పేజీలు : 08


# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



ఎన్నికల సాధారణ పరిశీలకులు
ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**ప్రజాపక్షం/వాజేడు :** ఎన్నికల్లో ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉండే పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు(పీ.ఓ., ఓ.పి.ఓ. లు) సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్ అన్నారు.మంగళవారం వాజేడు మండల కేంద్రం లోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పోలింగ్ అధికారులకు శిక్షణ తరగతులను సందర్శించి, మూడవ విడత లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని సూచించారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ, విజయ, ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లు, మాస్టర్ ట్రైనర్, పిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## మూర్ఖులకు అభివృద్ధి పనులు కనిపించవు

**ప్రజాపక్షం /జఫర్‌గడ్:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాటం దేవేంద్రను గెలిపిస్తే కూనూర్ గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తీసుకువస్తానని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం మండలంలోని కూనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలుపించాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ కూనూర్‌లో రాజయ్యకు మొహం చెల్లకనే వేరే వాళ్లను పంపించాడని విమర్శించారు. మూర్ఖులకు గ్రామంలో జరిగిన అభివృద్ధి కనిపించదన్నారు. కూనూర్ గ్రామం అభివృద్ధి చెందిందంటే అది కడియం శ్రీహరి ద్వారానే జరిగిందన్నారు. గతంలో రాజయ్యతో కలిసి కూనూర్‌కు వచ్చినపుడు మహిళలు చెప్పులు, చీపుర్లతో తిరగబడ్డారని అపుడు తాను మహిళలకు సర్దిచెప్పి ఆపానన్నారు. గీకుడు, గోకుడు అలవాటు నాకు లేదని, 30 ఏళ్లుగా నీతి, నిజాయితీతో పనిచేస్తున్నానన్నారు. కూనూర్ గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాటం దేవేంద్రను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి

# ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం



వరంగల్ పోలీస్ కమిషనర్
సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను

తరువాయి 2లో



# అలర్ట్‌గా ఉంటూ విస్తృత తనిఖీలు చేపట్టాలి

**ప్రజాపక్షం /జనగామ:** గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వయించడంలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌ట బృందాల పాత్ర కీలకమన జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలుపైన ఎఫ్ ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు, తహశీల్దార్లతో మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షించారు. సందర్భంగా జనరల్ అబ్జర్వర్ రవికిరన్ మాట్లాడుతూ పోలింగ్ సమయంలో నగదు, మద్యం, తదితర ఆశ చూపి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉంటుందన్నారు. పోలింగ్ అయిపోయే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి సజావుగా అమలు కావాలంటే ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు క్షేత్ర స్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంగన కాకుం డా చూడాలన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు ఎక్కడ రావద్దని, నిఘా పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ ప్రచార సమయం అయిపోగానే ఎక్కడ మీటింగ్‌లు జనగకుండా చూడాలన్నారు. ఎంసిసి ఆంక్షల మీద గ్రామ పంచాయతీలలో టామ్ టామ్ వేపించాలన్నారు. సంఘ విద్రోహ చర్యలు పరిమితిని మించి ధనాన్ని వ్యయం చేయడం తదితర అంశాలను ఈ ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు నిషితంగా పరిశీలించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఏసిపి పండరి చేతన్, ఎంసిసి నోడల్ ఆఫీసర్ విక్రమ్, తహాశీల్దార్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం రఘునాథపల్లి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికార, డిసిపి పరిశీలించారు.

# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



**ప్రజాపక్షం/ములుగు:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహన ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మొదటి విడత ఎన్నికలు జరగనున్న గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహిచారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వలన ర్యాండమైజేషన్ ప్రక్రియ నుండి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. మొదటి విడతలో 379 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో అగ్రగామిగా తెలంగాణ

### డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధనవంతి



**ప్రజాపక్షం / జనగామ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రపంచ పఠంలోకి చేరువుతుందని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి అన్నారు. సంక్షేమంలో అగ్రాగామిగా ఉంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. తెలంగాణ రైసింగ్ ద్వారా ప్రపంచ దేశాలను ఆకర్శించిందన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ 78వ పుట్టిన రోజు వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో మంగళవారం జనగామలోని విజయ పంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ధనవంతి మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సరిగ్గా రెండేళ్లు అవుతుందన్నారు. ఈ రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని, ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. హామి ఇచ్చిన ఆరు గ్యారెంటీతో పాటు హామీ ఇవ్వని పనులు కూడా చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల సరసన తెలంగాణను ఉంచాలని రేవంత్‌రెడ్డి ఎంతో కష్టపడుతున్నాడన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని, గ్రామాల్లో జరిగే అభివృద్ధిని తెలియజేస్తూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ అందరం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. జిల్లాలోని సీనియర్ నాయకులు సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు నడుస్తానని, అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనగామలో కాంగ్రెస్ బలోపేతం కోసం అందరు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్లు వేమళ్ల సత్యనారాయణరెడ్డి, సుధాకర్, నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ కృష్ణ, వంగాల కళ్యాణి, మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, రాంచందర్, జమాల్ షరీఫ్, బొట్ల నర్సింగరావు, ఉడుత రవి యాదవ్, జిల్లెల సిద్దారెడ్డి, చౌల్లేటి వనజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సోనియాగాందీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.

## ప్రభుత్వ అండతో గ్రామాభివృద్ధి

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



**ప్రజాపక్షం/గూడూరు:** మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు.మంగళవారం గూడూరు మండలం కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు భార్టీ ర్యాలి నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఉచిత సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్సు సాకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ ఉచిత విద్యుత్త్ అందచేస్తుందని ఆయన అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయాలు రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రభుత్వ మీకు అండగా ఉంటుందని అభివృద్ధి చేసే భాద్యత నాదే అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుజేస్తున్నామని అన్నారు. మండలనాయకలు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు : కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** ఈనెల 11న జరిగే మొదటి విడుత ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మొదటి విడుత ఎన్నికల ఏర్పాట్ల మీద తహశిల్దార్, ఎంపీడీవోలకు మంగళవారం గూగుల్ మీటింగ్ ద్వారా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డ్‌కి ఎన్నికలకు తగ్గట్టుగా బ్యాలెట్ పేపర్ పంపిణి పక్కాగా జరగాలన్నారు.పోలింగ్ కేంద్రాలలో, పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా తగు సౌకర్యాలు ఉండాలన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకే ఎన్నిక సమయం ఉన్నందున వందశాతం పోలింగ్ జరిగేలా గ్రామాలలో టామ్ టామ్ చేయించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు.

## బిసి అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి

### చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణలో వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ వెల్లడి



**ప్రజాపక్షం/ హనుమకొండ టౌన్ :** బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జిల్లాలోని బీసీలకు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గానీ, మక్తల్, కొత్త గూడెం, హుస్నాబాద్ లలో జరిగిన బహిరంగ సభలో గానీ సీఎం రేవంత్ రెడ్డి గానీ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడడం లేదని, బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా.. అని ఆయన ప్రశ్నించారు. కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీ కలిసిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలని, పార్లమెంట్ నడుస్తున్నందున పార్లమెంట్లో కార్యాచరణ పై ఎందుకు చర్చించలేదో బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లు ను తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతం కు తగ్గించడం వలన కేవలం 2300 సర్పంచ్ సీట్లు బీసీలకు వచ్చినవని,ఇలా బీసీలను మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ, తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి జిల్లా నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు దొడ్డపల్లి రఘుపతి, డా. చిర్ర రాజు, బోనగాని యాదగిరి గౌడ్, తమ్మేల శోభరాణి, తెల్ల సుగుణ, కిషోర్ భీమగాని యాదగిరి, బక్కి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కేంద్రం విడుదల చేసిన నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, బీజేపి హన్మకొండ మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. మంగళవారం మండలంలోని కూనూర్ గ్రామంలో మండల పార్టి అధ్యక్షులు కోరుకొప్పుల నగేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రచార ర్యాలీలో వారు మాట్లాడుతూ బీజేపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చేగొండ శ్రీదేవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు శశిధర్‌రెడ్డి, రవి, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి తావులేనిది సిపిఐ

### సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కంచనపల్లిలో అవినీతికి తావులేని సీపీఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పసుల డానియల్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం చివరి రోజున మంగళవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సీపీఐ పార్టీ భారీ ర్యాలీ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యలు తీరాలన్నా, గ్రామం అభివృద్ధి చెందాలన్నా, అవినీతి లేని పాలన ప్రజలకు అందాలన్నా కేవలం కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకుడు సీపీఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసుల దానియేల్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఆది సాయన్న, పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి, మండల సహాయ కార్యదర్శి మల్లేశం, నాయకులు శ్రీను, రేణుబాబు, ప్రవీణ్, గణేష్, లత, దయాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ ఎన్నికలలో బోణీకొట్టిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పడమటి తండా (డి) గ్రామ పంచాయతీలో జరిగిన స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని నమోదు చేసుకుంది. మొత్తం 8 వార్డులను కలిగి ఉన్న ఈ గ్రామ పంచాయతిలో 5 వార్డులు ఇప్పటికే ఏకగ్రీవం కాగా మిగిలిన 3 వార్డులలో పోటీ నెలకొని ఉంది. మంగళవారం నామినేషన్ల ఉపసంహారణకు చివరి రోజుగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జాటోతు నవీన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బోణీ కొట్టడంతో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అదేశించారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో మంగళవారం వీడియో సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే పోలీస్ స్టేషన్ అధికారులతో ముచ్చటిస్తూ ఎన్నికలు ముందు,ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టేషన్ అధికారులు తీసుకుంటున్న బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల రోజు, ఎన్నికలు అనంతరం నిర్వహించే బడే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తు బందోబస్తూ ఏర్పాట్లు, అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందొబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి వుంటుందని. ప్రధానంగా ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని, పోలీంగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలు కేవలం ఒక్కటే మార్గం వుండాల చూసుకోవాలని, ఏదెన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో అదనపు పోలీసులను రప్పించుకోవాలని. పొలింగ్ సమయంలో ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రంలోని ఎవరిని అనుమతించకుండా, అప్పటి వరకు వున్న ఓటర్లను మాత్రమే ఓటేంసేందుకు అనుమతించాలని, పోలింగ్ పరసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తం వుండాలని, ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నిక అయ్యే వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, కవిత, రాజమహేంద్ర నాయక్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలుపాల్గోన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ డీసీసీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు,పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు.మొదట కేక్ కట్ చేసి హనుమకొండ జిల్లా ,వరంగల్ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పార్టీ గౌరవ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నామని వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తు ,హనుమకొండ,వరంగల్ జిల్లా ప్రజల, పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రపంచంలోనే ఒకే ఒక్క కుటుంబం మొత్తం కూడా దేశం కోసం హత్యలకు గురైనారని,వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు.అలాంటి కుటుంబంలో నుంచి వచ్చిన సోనియా గాంధీని బీజేపీ నాయకులు ఎన్నో సార్లు అపనిందలు,అవమానాలు చేసిన నిలదొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు.మెట్టినింటికి వచ్చి గాంధీ వారసత్వం ఎలా వుంటదని అవహేళన చేసిన మూర్ఖులు బీజేపీ నాయకులు.ఆనాడు దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు కూడా మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేసిన నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు.దేశంలో రూపాయి పతనం ,ఇండిగో విమానాల రద్దును ప్రజల నుంచి ప్రజల తప్పు దోవ పట్టించేలా ప్రధాని మోడీ నెహ్రూను విమర్శించడం సరికాదన్నారు.దేశంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభం పై బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.గాంధీజీ ని చెప్పిన గాడ్సే గొప్పోదనడం సిగ్గుచేటు అని ,మీరూ మీ పార్టీ దేశానికి చేసింది ఏంటని అన్నారు.రూపాయి పాతనానికి కారణం బీజేపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలే అని అ న్నారు.ఈ వేడుకలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లు బొద్దిరెడ్డి ప్రభాకర్,ఈవీ శ్రీనివాస్ రావు,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం 51వ డివిజ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలో పాల్గొని స్థానికంగా వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు.స్థానికంగాఅరటిపండ్లు పంపిణీ చేశారు.

# పసర గ్రామంలో దడ పుట్టించిన కత్తెర

## దేవేంద్ర రాజేష్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామంలో సిపిఎం సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ ప్రత్యర్థులకు గుండెల్లో దడ పుట్టించేలా ఎన్నికల ప్రచారం సాగిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి తెలిపారు ఈ రోజు ఎన్నికల ప్రచారంలో సబ్బండ వర్గాల ప్రజల పాల్గొన్నారు దశాబ్దల కాలం నుండి పేద ప్రజలకు సిపిఎం పార్టీ అండగా నిలిచిందని అనేక పోరాటాలు చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కారం కొరకై పోరాటాలు చేస్తు ప్రజల మన్ననలు పోందుతూ ఈ రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేసిందని తెలిపారు పసర గ్రామంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యలయం నుండి ప్రదర్శన ప్రారంభమై అగ్రభాగన సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ అభివాదం చేస్తూ ప్రదర్శన కొనసాగించారు ఈ ప్రదర్శనలో వేలాది మంది ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని తెలుపుతూ సిపిఎం అభ్యర్థికి మద్దతు తెలిపారు ప్రదర్శన అభ్యుదయ కాలనీ వరకు కొనసాగింది సనప దేవేంద్ర రాజేష్ గెలవడం ద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ తుమ్మల వెంకట్ రెడ్డి చిట్టిబాబు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి... మీకు అండగా ఉంటాం

**ప్రజాపక్షం/తొర్రూరు :** మీ ఇంటి బిడ్డగా తనను ఆశీర్వదించాలని మండలంలోని అమ్మాపురం గ్రామ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ముద్దం సునితా వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తను ఆదరించి గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అమ్మాపురం మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, మాజీ ఎంపీటీసీ డొనుక ఉప్పలయ్య, సీనియర్ నాయకులు కడారి జయసింహారెడ్డి, నర్సింహారెడ్డి, తీగల సంజీవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దాంశెట్టి సోమేశ్వర్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జనగామ జిల్లా నిర్వహణ కార్యదర్శిగా జఫర్‌గడ్ మండల కేంద్రానికి చెందిన దాంశెట్టి సోమేశ్వర్‌ని నియమించడం జరిగిందని కౌన్సిల్ ఫౌండర్, చైర్మన్ డా. సంపత్‌కుమార్, కౌన్సిల్ సెక్యూరిటీ వింగ్ ఇంచార్జి డా. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ తనను ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించడంపై సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, పేదల హక్కుల కోసం, వరకట్నం వంటి సాంఘిక దురాచారాలపై, బాలకార్మికుల హక్కులు, తదితర అంశాలపై ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని వివరించారు.



**పలువురి హర్షం...**

జఫర్‌గడ్ మండల ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న దాంశెట్టి సోమన్నను జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జనగామ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించడంపై మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యుగంధర్, కోశాధికారి ఇమ్మడి అశోక్, జోనల్ చైర్మన్ గందె సోమన్న, జిల్లా సేవాదళ్ కార్యదర్శి బోనగిరి శ్రవణ్‌కుమార్, జిల్లా నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో ఏఐసిసి అధ్యక్షురాలు యూపిఏ చైర్‌పర్సన్ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు జిల్లా డిసిసి అధ్యక్షులు ఎండి అయూబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న, కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష, శ్రీమాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బస్వరాజు కుమారస్వామి, పిసిసి మెంబర్ నల్గొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు దూపం సంపత్, జన్ను అరోహన్, జన్ను రవి, దామెర సర్వేశం, బిల్లా శ్రీకాంత్, కరాటే ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంట్ల రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్ శ్రీనివాస్, కూరతోట సదానందం, కుసుమ సాగర్, ఎస్ఎస్ యూఐ నగర మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, బైరబోయిన చంద్రమౌళి, కొడాటి అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళలు, తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# బండారి రాజ్ కుమార్ గ్రంథానికి వాసిరెడ్డి పురస్కారం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఆచార్య వాసిరెడ్డి భాస్కర్ రావు పురస్కారాన్ని ఈ ఏడాది బండారి రాజ్ కుమార్ రచించిన తెలంగాణ కవి ముద్ర గ్రంథానికి అందిస్తున్నట్లు అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ తెలిపారు. అరసం ఆధ్వర్యంలో ఈ నెల 14న హనుమకొండ లష్కర్ బజార్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ప్రముఖ నవలా రచయిత డాక్టర్ కాలువ మల్లయ్య, గౌరవ అతిథిగా తెలంగాణ అరసం అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరాస్వామి, వక్త లుగా వాసిరెడ్డి క్రిష్ణారావు, నిధి (బ్రహ్మ చారి) హాజరు కానున్నట్లు డాక్టర్ శంకర్ నారాయణ తెలిపారు.

# భారీ ర్యాలీతో ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్వతంత్ర అభ్యర్థి అబ్బాస్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** నిడిగొండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తన శక్తి వంచన లేకుండా పాటుపడతానని ప్రజలు ఆదరించి తనను, వార్డు సభ్యులను గెలిపించాలని టీడీపీ పార్టీ బలపరిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మహ్మద్ అబ్బాస్ మియా ప్రజలను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం చివరి రోజున మంగళవారం మండలంలోని నిడిగొండ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి అబ్బాస్ మియా, వార్డు సభ్యులు గ్రామస్థులతో కలిసి భారీ ర్యాలీని నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా తనను ఆదరించి ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. పోటీలో ఉన్న వార్డు సభ్యులు మంగ చందు, వీరయ్య, యాదగిరి, ప్రవళిక, శ్రీనివాస్, నర్సింగరావు,మల్లేశం, తానాజీ, యాదగిరి, పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు స్థానిక సెలవు

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జిల్లాలో మూడు వి డుతలుగా జరిగే గ్రామ పంచాయితి ఎన్నికల సం దర్భంగా ఆయా మండలాలలో పోలింగ్ రోజు స్థా నిక సెలవులు ఇవ్వనున్నట్లు జిల్లా ఎన్నికల అధికా రి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్11,14,17వ తేదీలలో పంచాయతీ ఎన్నికలు జరుగుతుండగా ప్ర భుత్వ ఆదేశాల మేరకు ఆయా చోట్లలో స్థానికంగా సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నన్ను గెలిపించండి... నెలరోజుల్లో కోతుల సమస్య పరిష్కరిస్తా

## పాలంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి చల్లగొండ రాజు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే నెల రోజుల్లో యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప పాలంపేట గ్రామంలో కోతుల బెడద లేకుండా నెలరోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని పాలంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి చల్లగొండ రాజు అన్నారు. మంగళవారం రోజు పాలంపేటలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరంల నుండి కోతుల బెడద ఉండడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాలంపేట గ్రామస్తులు నన్ను ఆదరించాలని, ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మల్క రమేష్, కారుపోతుల సత్యం, చింతం ప్రకాష్, ఓల్లాల బిక్షపతి, డోలి శ్రీనివాస్, పిట్టల శేఖ ర్, చిరంజీవి, రాజేష్, అనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శి ఇంటిపై దాడిచేసిన వారిని శిక్షించాలి

**ప్రజాపక్షం/జనగామ:** లింగాలఘనపురం మండలంలోని సిరిపురం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శిపై బీఆర్ఎస్ నాయకులు కళ్లెం సంజీవ, మూటకూరు మల్లేష్, అశ్విని, అశోక్, ఐలయ్యతోపాటు ఇంకొంత మంది కాంగ్రెస్‌కే మద్దతు చేస్తావా అంటూ దాడి చేయడానికి ప్రయత్నించిన సంఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దాడిని అడ్డుకునే సమయంలో బాధితుని భార్య ఉపేంద్రపై కూడా బూతులు బెదిరింపులు జరుగడంతో ఆమె మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. కుటుంబ సభ్యులు వెంటనే జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిని సందర్శించిన సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎవరికైనా మద్దతు ఇచ్చే అవకాశం ఉందని దాన్ని అర్థం చేసుకోకుండా ఓడిపోతామనే భయంతో ఒక రాజకీయ పార్టీ ఇంకొక రాజకీయ పార్టీపై దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనన్నారు. నాయకులు ప్రకాష్, అజారుద్దీన్, ఉపేందర్, కరుణాకర్, దేవదానం, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత కొనిజేటి భిక్షపతి కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండల మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు కొనిజేటి భిక్షపతి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఆయన అధికారికంగా పార్టీలో తన అనుచరులతో చేరారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని పణంగా పెట్టి ఎన్నో పోరాటాలు చేశామని, రైల్వే కేసులు, పోలీస్ కేసులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కేసుల్లో ఇరుక్కొని ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా తీవ్ర నష్టాలు చవి చూశామని, కానీ పదేళ్ల తెలంగాణాపై ఆధిపత్యం చేసిన కెసిఆర్ గాని, బిఆర్ఎస్ శాసనసభ్యుడిగా ఉన్న ఆనాటి పెద్ది సుదర్శన్ రెడ్డి గాని ఉద్యమకారులకు సరైన గుర్తింపు ఇవ్వలేదని బాధ వ్యక్తం చేశారు. నేను పదవులు అడగలేదు.. ఒకే ఒకసారి నెక్కొండ జనరల్ సర్పంచ్‌గా సేవలందించే



దుకు పార్టీ తరుపున టికెట్ కోరానని, అది కూడా తిరస్కరించారు. ఇది సమంసజం కాదని, అందుకే పార్టీని వీడి తెలంగాణ ఉద్యమ త్యాగాలను గౌరవించే కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కొనిజేటి భిక్షపతి వంటి ఉద్యమ కార్తకర్లు తెలంగాణ ఆత్మ, ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుందని, ఆయనకు తగిన ప్రాధాన్యం, సముచిత స్థానం తప్పకుండా కల్పిస్తామని హామీ ఇచ్చారు. భిక్షపతి చేరికతో నెక్కొండ,..నర్సంపేట పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహం నెలకొన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్, రామ లింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీలో నూతనంగా చేరిన ఎలక్ట్రిసిటీ మాజీ అధికారి చల్ల రగోతం రెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, మెరుగు విజయ స్వామి, ఎదునూరి సాయికృష్ణ, ఎదునూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య



**ప్రజాపక్షం/రాయపర్తి:**స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తూరు గ్రామ స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తున్నానని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన త్రాగునీరు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు వంటి ప్రధాన సమస్యలను తీర్చుతానని అన్నారు. ప్రజలు తన గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామ యువత డిమాండ్లను నెరవేరుస్తానని, వారి నమ్మకం కోసం బాండ్ రూపంలో రాసిస్తానని అన్నారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ములుగు:**బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముదుతనపల్లి మోహన్‌పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిపై కాంగ్రెస్ గుండాలు, కత్తులు, ఇనుపరాడ్లతో దాడి చేయడంతో ఆయనను వెంటనే ములుగు హాస్పటల్‌కు తరలించారు. మంత్రి సీతక్క అండదండలతో స్థానికులను బెదిరింపులకు పాల్పడుతున్న దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగాలపల్లి గ్రామంలో ఓటమి భయంతోనే ఇలాంటి దాడులు బెదిరింపులకు ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిపించాలని ఎన్నికల కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యేగా కెఆర్ నాగరాజు రెండేళ్లు పూర్తి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులుగా కెఆర్ నాగరాజు గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి మంగళవారం నాటికి రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో, స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచార సభలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ "రెండు సంవత్సరాల క్రితం ఇల్లంద గ్రామంలోనే మా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాము. నేడు మళ్లీ ఇదే గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ గారి గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటూ, మీ అందరి అపారమైన అభిమానంతో రెండేళ్ల ప్రజాసేవ చేయగలిగాను. అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఉన్నాను" అని పేర్కొన్నారు. ప్రజలకు నిజమైన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, మరో పది సంవత్సరాల పాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో సుస్థిరంగా కొనసాగుతుందని ఆశా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అయూబ్, పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## నెక్కొండలో రాజకీయ సమీకరణాలకు కొత్త ఊపు

### కాంగ్రెస్‌లో చేరిన రఘోతం రెడ్డి

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎలక్ట్రిసిటీ ఉన్నతాధికారి చల్ల రఘోతం రెడ్డి గురువారం స్థానిక ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన చేరికతో మండల కాంగ్రెస్‌కు శక్తి మరింత బలపడిందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బిసి వర్గాల రాజకీయ సాధికారతకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ స్థానాల్లో 42 శాతం బిసిలకు కేటాయిస్తానని ఇచ్చిన హామీకి అనుగుణంగా, నెక్కొండను జనరల్ సీటు నుండి బిసి అభ్యర్థికి టికెట్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. నెక్కొండ సర్పంచ్ అభ్యర్థిగా పెండ్యాల హరిప్రసాద్‌ను పార్టీ ప్రకటించగా ఆయన గెలుపుకు రఘోతం రెడ్డి అనుచరులు పూర్వకంగా కట్టుబడి పనిచేస్తామని ఎంఎల్ఏ ముందు ప్రతిజ్ఞ చేశారు.



రఘోతం రెడ్డి కాంగ్రెస్‌లో చేరికతో స్థానిక రాజకీయలకు కొత్త జోష్ వచ్చినట్లు నాయకులు, కార్యకర్తలు స్పందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, రామ లింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, చల్ల శ్రీపాల్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, మెరుగు విజయ స్వామి, మాజీ ఎంపిటిసి సభ్యులు చల్ల నాగిరెడ్డి, ఈదునూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా తెలంగాణ తల్లి సోనియమ్మ

### పిసిసి సభ్యుడు పెండెం రామానంద్

**ప్రజాపక్షం/నర్సంపేట :** తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చి తెలంగాణ తల్లిగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన తల్లి సోనియాగాంధీ అని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. యూపీఏ చైర్ పర్సన్, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోనియ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చి నాలుగున్నర కోట్ల ప్రజల కలను సహకారం చేసి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని, ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ వైస్



ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్లు కొల్లూరి మధుకర్, నల్లోద్దీన్ ఆయుబ్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమ, పట్టణ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### ఎంసిపిఐ (యు) జాతీయ కార్యదర్శి అశోక్ ఓంకార్

**ప్రజాపక్షం/ వరంగల్ :** దేశ ఆర్థిక వ్యవస్థకు మూలమైన వ్యవసాయ రంగాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. ఆలిండియా రైతు కోఆర్డినేషన్ కమిటీ (అఖిలభారత రైతు సమాఖ్య ఏఐకెఎఫ్ జమ్మూ రి కిసాన్ సభ జేకెఎస్) సంయుక్త జాతీయ సమావేశం కామ్రేడ్ అనుభవ్ దాస్ శాస్త్రీ, సత్నామ్ సింగ్ అజ్నాలాల అధ్యక్షతన వరంగల్ గ్రాండ్ ఇన్ హోటల్ లో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనేక సంక్షోభాలను ఉద్దేశ పూర్వకంగా తీసుకుని వచ్చి పెట్టుబడి దారులను, కార్పోరేట్ శక్తులను చొప్పించి వ్యవసాయ రంగం లో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టుతుందన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా దేశ రైతాంగం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, ఆ క్రమం లో దేశం లో బలమైన రైతు ఉద్యమాల నిర్మాణంనకు ఎఐకె ఎఫ్ జెకెఎస్ పూనుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో జాతీయ రైతు నాయకులు పర్గత్ సింగ్ జమ్మారి (పంజాబ్), భూప్ నారాయణ సింగ్ (బీహార్) ఆజాద్ సింగ్ మిరాన్, కుల్దీప్ సింగ్ (హర్యానా) సంజయ్ రౌత్, రమేష్ ఠాకూర్ (మహారాష్ట్ర), తూమాటి శివయ్య,కాటం నాగభూషణం (ఆంధ్రప్రదేశ్) విజయ్ రాఘవ్, షబ్బీర్ అహ్మద్ (రాజస్థాన్) వల్లెపు ఉపేందర్ రెడ్డి,పెద్దారపు రమేష్, ఎన్ రెడ్డి హంసా రెడ్డి (తెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు చైతన్య అవగాహన

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బస్ స్టాండ్ సెంటర్ లలో వరంగల్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం, స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య అవగాహన, కళాజాత కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంకృషి సంస్థ నిర్వాహకులు, జిల్లా ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబెర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాలలో జరుగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రతీ ఓటు హక్కు కలిగిన ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని వంద శాతం ఓటింగ్ నమోదు అయ్యేట్లుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటరు చైతన్య కరపత్రాలు అందజేసి ఓటింగ్ లో పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సిఎస్టీ వినియోగదారుల కన్వీనర్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబెర్ వసంత, అనంతరం సామాజిక కళాకారులు రాము, వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షులు, స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులుసుదర్శన్ గౌడ్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబెర్ నాగేల్లి సారంగం గౌడ్, వెంకట్రామనర్సయ్య, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య, ఉపాధ్యాయులు మమత, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక సర్పంచ్‌లు గెలవాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని జీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆత్మకూరు, దామెర, నడికుడ మండలాలకు చెందిన సర్పంచులు, వార్డు సభ్యులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలపరచాలని, గ్రామ స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త శ్రమించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే ములుగురి భిక్షపతి, ఎన్నికల పరిశీలకులు వజయ్,ఎఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు, దామెర, నడికుడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కమలాపురం రమేష్, మన్నెం ప్రకాశ్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్ , ఎన్నికల ఇంచార్జీ లు ఆత్మకూరు సంపత్ , కోయ్యడ శ్రీను, సోద రామకృష్ణ, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనికర్,మాజీ జెడ్పీటీసీ లు పాడి కల్పనా దేవి, కక్కేర్ల రాజు, ఆయా గ్రామాల ఎన్నికల ఇంచార్జీలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తీగల వేణిలో ఇండియా లిటరసి ప్రాజెక్ట్ పై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణి జిల్లా పరిసత్ ఉన్న పాఠశాలలో ఇండియా లిటరసి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం విధ్యర్థులకు కెరియర్ గైడెన్స్ పై కేరియర్ గైడ్ కొటా కిషోర్ బాబు అవగాహన కలిగించారు. ఈసందర్బంగా ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు టెన్త్ తర్వాత వివిధ కోర్సులు విద్యా అవకాశాలను గూర్చి వివరాలను వెల్లిడించారు.విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కెరియర్ను ఎంచుకోవాలని అన్నారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు షేక్ అబ్దుల్ ఫక్ మాట్లాడుతూ పదో తరగతి తర్వాత ఏం చేయాలనే సందేహం ప్రతి ఒక్క విద్యార్థికి దిశా నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సుల గురించి తెలియజేయడమే కాకుండా విద్యార్థులకు ఎపుడు అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ చార్జ్ నెంబర్ హెల్ప్ లైన్ నెంబర్ వెబ్సైట్ ఉపయోగించి కేరియర్ మరింత అవగాహన పెంచుకోవాలని దీని కోసం ఈ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉండేందుకు కెరియర్ హ్యాండ్ బుక్స్ స్టూడుంట్స్ సెల్ఫ్ డిస్కవరీ బుక్లెట్స్ మరియు కెరియర్ షార్ట్ అంటే మెటిరియల్ విద్యార్థులకు అందించారు. ఈకార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఇండియా లిటరిస్ ప్రాజెక్ట్ తెలంగాణ చాప్టర్ కో ఆర్డినేటర్ రమేష్ దొంత ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వాసుదేవ చార్యులు కెరియర్ గైడ్ కోట కిషోర్ బాబును పాఠశాల సిబ్బంది సన్మానించిరు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పంపిణి సాంబయ్య చాపల సంపత్ గోల్లపూడి రాణి సరస్వతి విద్యార్థులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 17న జరిగే గ్రామ పంచాయితి ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావలిని పాటించాలని పాలకుర్తి సీఐ జానకీరామ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వల్మిడి క్లస్టర్ గ్రామ పంచాయితిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులందరు ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా మసలుకోవాలని, ప్రజలందరు కూడా స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. లేనిపోని గొడవలకు పాల్పడి కేసుల పాలు కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజ్‌కుమార్, వెంక టరమణ, శ్రీనివాస్, పోటీ చేసే అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి దేవస్థానానికి వాల్ ఫ్యాన్ అందజేత

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**భద్రకాళి దేవస్థానానికి పెగడపల్లి వాస్తవ్యులు పేరం వెంకటేశ్వర్లు రజిత దంపతులు, గడ్డం రాకేష్ సాయిశ్రీ దంపతులు ఒక క్రాంప్టన్ కంపెనీ వాల్ ఫ్యాన్‌ను దేవస్థాన ధర్మకర్తలు తౌనుపునూరి వీరన్న, పాలడుగుల అంజనేయులు, మూగా శ్రీనివాసరావుల సమక్షంలో దేవాదాయ కార్యనిర్వహణాధికారి రామల సునీతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది కాంతి కుమార్, హరినాథ్, కృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుతిరుగుడు పువ్వులా తిరిగే వ్యక్తి కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**పొద్దుతిరుగుడు పువ్వుల తిరిగే వ్యక్తి కడియం శ్రీవారి అని జనగామ బీ ఆర్ఎస్ పార్టీ, శాసనసభ్యులు పల్లా రాజశేఖర్ రెడ్డి, వారిని విమర్శించారు. మంగళవారం, మండలం లోని నెల్లుట్ల కుందారం, ష్టగూడెం, చీటూరు నేల పుగుల, నవాబుపేట, పలు గ్రామాలలో, వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పవేశపెట్టిన హామీలను ఇవ్వకుండా ప్రజలను మోసం చేసి, పబ్బం గడుపుతున్నారని, వారు ఆరోపించారు. కడియం శ్రీహరి, అభివృద్ధి చేశానంటూ, ప్రజలను మోసం చేసి, గ్రామాలలో ఏ ముఖం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ఓటు వేయమని, అడగటం సిగ్గు చేయడానికి వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, గెలిస్తే నీలిమ హాస్పిటల్ లో, ఉచితంగా వైద్యం అందజేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర నాయకులు, సేవేల్లిసంపత్, మాజీ వైస్ ఎంపీపీ, చౌదర్పల్లి శేఖర్ కుమార్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, చిట్ల ఉపేందర్ రెడ్డి, నల్ల రాహుల్, నల్ల మైసయ్య, పార్టీ నాయకులు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తినేనిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో గిరిజనులపై గిరిజనేతరుడైన ముత్తినేని ఆదినారాయణ ఆదివాసీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేసిన అతని పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ నమోదు చెయ్యాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య అన్నారు. ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గిరిజనులపై తప్పుడు ఆరోపనులు చేస్తున్న ముత్తినేని ఆదినారాయణకు గిరిజన ప్రాంతంలో నిషేధించబడ్డ వారు ఎలాంటి చట్టాలు జివోలు ఆర్టికల్స్ ప్రభుత్వ చట్టాలు అర్హత లేకుండా నివాసము జీవించడం హక్కు చట్టము లేనివారు మాట్లాడడం నేరం .గిరిజన ప్రాంతంలో నిషేధించబడ్డ గిరిజనేతరుడైన ముత్తినేని ఆదినారాయణకు మాట్లాడే హక్కు లేదు. గిరిజనేతరుడు అయిన ఆదినారాయణ తన ఫోన్ నుండి తాటి నాగరాజు, ఆదివాసి గిరిజనుడికి ఫోన్ చేసి బండా బూతులు తప్పుడు మాటలు మాట్లాడిన అతని పై చర్యలు తీసుకోవాలని, 09/12/2025 రోజున మంగపేట పోలీసుస్టేషన్ లో గొప్ప వీరయ్య ఫిర్యాదు చేశారు. ఒక కోటి ఇరువై నాలుగు లక్షలు రూపాయలు గిరినేతరుల వద్ద గొప్ప వీరయ్య తీసుకున్నారని ఆరోపణ చేశారు. గొప్ప వీరయ్య ఒక కోటి ఇరవై నాలుగు లక్షలు తీసుకున్నట్లు నిరూపించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాం. ముక్తి రాములు 27/10/2025 రోజున నా పట్ట భూమిని దౌర్జన్యంగా గంపోనిగూడెం లో భవన నిర్మాణం చేస్తున్నాడు. పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. 04/11/2025 రోజున మంగపేట పోలీసు స్టేషన్ లో గొప్ప వీరయ్య పై వచ్చిన ఫిర్యాదు ఇట్టి పిర్యాదులపై మంగపేట స్థానిక ఎస్ఐ టివిఅర్ సూరి విచారణ జరిపి గిరిజనేతరుల పై మా గిరిజన చట్టం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. ముత్తినేని ఆదినారాయణ తప్పుడు ఆరోపణలపై ఆదివాసి ప్రజా సంఘాలు చర్చలకు సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి నాగరాజు పున్నెం రాములు తోలేం నరసింహారావు, అన్నెబోయిన సమ్మయ్య, జబ్బా నరేష్, చాద హరిబాబు, ఆక తిరుమలరావు, చీమల నాగభూషణం, యాలం లక్ష్మీనారాయణ, ముక్తి లక్ష్మి, ముక్తి రవి పాల్గొన్నారు.

## ముగిసిన మొదటి విడుత ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం / వేలేరు :** గ్రామపంచాయితీ ఎన్నికలలో సర్పంచ్,వార్డు సభ్యులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెద్దివెంకటనారాయణగౌడ్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా వేలేరు మంలంలోని ఎర్రబెల్లి గ్రామంలో చివరిరోజున ఎన్నికల ప్రచారంలో పాల్గొని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.అలాగే రెండవ విడుత ఎన్నికల ప్రచారంలో బాగంగా వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యులు ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా విజయపురి మల్లికార్జున్ ఇంటింటికి తిరుగుతూ వేలేరు గ్రామఅభివృద్ధికోసం కృషిచేయడమే కాకుండా వేలేరు మండలంగా ఏర్పాటు చేశానని మండలకార్యాలయాల ఏర్పాటు కోసం కృషిచేశానని మరోమారు వేలేరు గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య,వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యులు కూరపాటి అశోక్,మెరుగు కోమల,చిలుకూరి రాజమల్లయ్య,రఘునాయకుల శ్రీధర్‌రెడ్డి,బొజ్జ రజితపాల్గొన్నారు.

## ఎనికల నిర్వహణలో అధికారుల అప్రమత్తత



**ప్రజాపక్షం / వేలేరు :** రెండవ విడుత సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు ఈనెల 14న జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని వేలేరు మండల ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న సూచించారు,సోమవారం వేలేరు మండలకేంద్రంలోని రైతువేదికలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్‌లలో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈసంధర్భంగా వారుమాట్లాడుతూ గ్రామాలలోగల పోలింగ్ స్టేషన్‌లలో ఎన్నికలు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు,రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా ప్రతిఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకునే విధ ంగా ఎన్నికల నియమావళిని గూర్చి శిక్షణ ఇవ్వడం జరిగిందని మండలంలోని అన్నిగ్రామాలలో పోలింగ్ స్టేషన్లలో అన్నిరకాల సౌకర్యాలు చేయడం జరిగిందని,అదేవిధంగా ప్రిసైడింగ్ అధికారులు ముందు రోజే వారికి కెటాయించిన పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని వాటికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వారు మండలకార్యాలయానికి వచ్చి దరఖాస్తు ఫారాన్ని రిటర్నింగ్ అధికారుల నుండి తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా కౌంటింగ్ ఏజెంట్లు గానీ వారికి సంబందించిన దరఖాస్తు ఫారాలు అవసరమైనచో మండలప్రజాపరిషత్ కార్యాలయానికి వచ్చి ఎన్నికల ఎన్నికల రిటర్నింగ్ అధికారులందరూ మండలప్రజాపరిషత్ కార్యాలయంలో సమయాయుకూలంగా ఉండేవిధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,మండలవిద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి,ఎంపిఒ భాస్కర్,ట్రైనింగ్ ఆఫీసర్‌నరేందర్ రెడ్డి,రవీందర్‌రెడ్డి,దయాకర్‌పాల్గొన్నారు.

## పార్లమెంటులో బిసి బిల్లు వెంటనే ప్రవేశ పెట్టాలి



**ప్రజాపక్షం/మంగపేట:**దేశవ్యాప్త కుల గణన తెలంగాణ 42 రిజర్వేషన్ బిల్లు చట్ట భద్రత కల్పించాలని కోరుతూ బిసి ఆజాది ఫడరేషన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిసి ఆజాది ఫడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల కార్యవర్గంతో పాటు రాష్ట్ర కార్యవర్గం జాతీయ కార్యవర్గం బుధవారం ఉదయం 9 గంటలకు ఢిల్లీ చేరుకుంటుందని డిసెంబర్ 10, 11, 12 , 13 తేదీలలో ఢిల్లీ వీధులలో బిసిల నగారా మోగించినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం 6:50 నిమిషాలకు వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి బిసి ఆజాది ఫడరేషన్ కార్యవర్గంతో ఢిల్లీ ప్రయాణమయ్యారు. జనాభా దామాషా ప్రకారం బిసి లకు విద్య ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో అందవలసిన న్యాయమైన రిజర్వేషన్ వాటా సాధించే వరకు వరకు పార్లమెంట్ సాక్షిగా జంతర్ మంతర్ వద్ద దీక్ష శిబిరం ఏర్పాటు చేస్తామని దేశంలో ఉన్న అన్ని పార్టీల మద్దతు కూడగట్టి కేంద్రం తో పోరాడి రిజర్వేషన్ ఫలాలు బిసి ప్రజలకు వచ్చేంత వరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని పార్లమెంట్ సెషన్ నడుస్తున్న సందర్భంగా దేశ అటెన్షన్‌బిసి బిల్లు పై వచ్చేలా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికల భాస్కర్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడుపంజాల రేవంత్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఉర్లగొండ మురళి, రాష్ట్ర నాయకులు ఒడ్నాల రవీందర్, బొంగోని అభిలాష్, వరాల అనిల్, ఉట్ల తిరుపతి పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే నా ధ్యేయం



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు గ్రామపంచాయితీ అభివృద్ధే నాధ్యేయం అని వేలేరు గ్రామసర్పంచ్ అభ్యర్థిగా ఎండి సద్దాంహుస్సేన్ టివి రిమోట్ గుర్తుకు ఓటువేసి అధ్యధిక మెజార్టీతో గెలిపించాలని వేలేరు మండలకేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ ఓటర్లను కోరారు.సోమవారం మండల కేంద్రంలోని పలు కాలనీలలో తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు.ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ వేలేరు గ్రామఅభివృద్ధికోసం స్పష్టమైన ఎజెండాతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలువడం జరిగిందని,గ్రామ పంచాయితీ నిధులు పారదర్శకంగా వినియోగించడమేకాకుండా,గ్రామంలో వీధిదీపాలు,డ్రైనేజీ వ్యవస్థ,స్ట్రీట్ లైట్ల ఏర్పాటు,లైబ్రరీపాఠశాల ప్రహారీ గోడ నిర్మాణంమహిళా సంఘాలసభ్యులకు చేయూత,యవకులకు క్రీడానైపుణ్యాలలో మెలకువలు తగినంత సహాయసహకారలు అందించడమేలక్ష్యంగాపనులుచేయడంకోసం వస్తు న్నా ఆశీర్వదించి టివి రిమోట్ గుర్తుపై ఓటు వేసి భా రీ మెజార్టీతో గెలిపించాలనిగ్రామప్రజలను విజ్ఞప్తిచేశా రు.

## హోరా హోరీగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం

**ప్రజాపక్షం/గూడూరు;** మండలంలోని 41 గ్రామపంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు చివరి రోజు హోరా హోరిగా ప్రచారం సాగింది. సర్పంచ్ అభ్యర్థులు గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కి తోడ్పుడుతుందని అభ్యర్థులు అన్నారు.దామరవంచ గ్రామంలో నూనవత్ రవి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఎంపిటిసిగా ఉన్నప్పుడు దామరవంచ గ్రామపంచాయతీ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని అన్నారు.మళ్ళి ప్రజలు అవకాశం ఇస్తే దామరవంచ గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకుంటానని అన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తాం:పోశాల అనిత

**ప్రజాపక్షం/ములుగు:**స్థానిక ఎన్నికలలో ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ అభ్యర్థి పోశాల అనిత అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో భాగస్వాములు ఉన్నామని, మేము గతంలో ఎంపిటిసిగా గెలిచి మా వంతుగా గ్రామానికి చేయాల్సిన పనులను చేస్తానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామలో ఉన్న రోడ్లను 97 శాతం పూర్తి చేసుకున్నామని, మన ఊరిలో డ్రైయినేజీ చాలా అధ్వాన్నంగా ఉందని, ఇప్పుడు ఆధునిక పద్ధతిలో డ్రైయినేజీ సిస్టంను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు.

## దివ్యాంగుల పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన సంధ్యారాణి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో మహిళా, శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మండల కేంద్రానికి చెందిన చిట్యాల సంధ్యారాణి షాట్‌పుట్‌లో ప్రథమ బహుమతి జువేలిన్ త్రో లో ద్వితీయ స్థానం సంపాదించి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డులు అందుకున్న సంధ్యారాణిని పలువురు అభినందించారు.

## పోస్టల్ బ్యాలెట్‌పై ఉద్యోగుల ఉత్వర్వులు సడలింపు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఉద్యోగులు పోస్టల్ ఓటును వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను సడలింపు చేయాలని, పరిమితంగా ఉండే ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్స్ సాధారణ ఓటర్ల మాదిరిగానే స్వస్తిక్ గుర్తుతో ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించి, సాధారణ ఓట్లతో లెక్కింపు చేసేలా చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశ్ ఒక ప్రకటనలో కోరారు. పోస్టల్ బ్యాలెట్స్‌ను ముందుగా లెక్కించడం వలన ఓటు రహస్యం బహిర్గితం అవుతుందని కావున ఆ ఓట్లను స్వస్తిక్ మార్కుతో ఓటు వినియోగించుకునేలా, ఆ ఓట్లను సాధారణ ఓట్లతో కలిపి లెక్కిస్తే ఓటు రహస్యం బహిర్గతం కాకుండా ఉంటుందని వెంటనే ఆ దిశగా ఉత్వర్వులు ఇచ్చి ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు.

# అవినీతి కన్నా.. అడుక్కు తినడం మిన్న

### జ్వాలా అవినీతి వ్యతిరేక సంస్థ, లోక్ సత్తా ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం





**ప్రజాపక్షం/హనుమకొండ :** అవినీతి కన్నా.. అడుక్కు తినడం మిన్న.. అని పేర్కొంటూ మంగళవారం హనుమకొండలో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆలోచింపజేసింది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం హన్మకొండలోని వేయి స్తంభాల గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. బిచ్చమార్జిస్తూ జీవనం సాగించేవారు ఈ ర్యాలీలో పాల్గొనడం విశేషం. జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ, లోక్ సత్తా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లోక్ సత్తా ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు బండారు రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విభాగాల్లో అవినీతి సర్వసాధారణంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అధికారులను ఏసీబీ పట్టుకుని కేసులు నమోదు చేస్తున్న.. వారిపై చర్యలు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్ సత్తా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జ్వాలా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారుల జీతభత్యాలు పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోందని,అయినప్పటికీ ప్రజలకు అవినీతి రహిత సేవలు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీబీకి పట్టుబడిన అధికారులకు మళ్లీ పోస్టింగ్ లు ఇస్తున్నారని, మళ్లీ ఉద్యోగం ఇవ్వకుండా నిబంధనలు కఠిన తరం చేయాలని ఉద్యోగ నుండి తొలగించాలని కోరారు. జీతాలు పింఛన్లు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులు, సిబ్బంది.. అడుక్కునే బిచ్చగాళ్ళ కంటే హీనమైన స్థితిలో ఉన్నారని అందుకే బిచ్చగాళ్ళతో ర్యాలీ నిర్వహించామని సుంకరి ప్రశాంత్ పేర్కొన్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనేందుకు యువత జ్వాలా అవినీతి వ్యతిరేక సంస్థలోచేరాలని పిలుపునిచ్చారు. మంగళవారం బిచ్చగాళ్లతో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆలోచింపజేసింది నిజంగా.. అవినీతిపరుల కంటే బిచ్చగాడులే నయం అని ప్రజలు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ వివి రావు, లోక్ సత్తా ఉద్యమ సంస్థ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జ్వాలా అవినీతి వ్యతిరేక కార్యవర్గ సభ్యులు అచ్చే అమర్నాథ్, బుర్రి కృష్ణమూర్తి, ప్రకాష్, గుండపు సాయిచెందు, ఎల్బీ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు, వరంగల్ నగరంలో ఉన్న బిక్షగాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## అందరి చూపు గూడూరుగ్రామపంచాయతీ సర్పంచ్ సీటుపైనే

**ప్రజాపక్షం/గూడూరు;**ఈ నేల 11వ తేదీ గురువారం స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల్లో గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వైపు అందరి చూపు పడింది.గూడూరు మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీలు ఉండగా మండల కేంద్రంలోని గూడూరు మేజర్ గ్రామపంచాయతీపై స్పెషల్లా నజర్ పెట్టారు. ప్రధాన పార్టీ నాయకులు దీంతో ప్రజలు గూడూరు సర్పంచ్ సీటుపై ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు.అదే కాకుండా ప్రధాన పార్టీలు అధికార పార్టీ కాంగ్రెస్ ప్రతి పక్ష పార్టీ టిఆర్ఎస్ బిజెపిలో పోటా పోటిగా ప్రచారాలు చేస్తూ అధికారులను ప్రసన్నం చేసుకుంటున్నారు. గెలుపుపై ఎవరి ధీమా వారికుండగా మేం గెలుస్తామంటే మేం గెలుస్తామని ప్రధాప పార్టీలు జోస్యం చెబుతున్నారు. గూడూరు మండల కేంద్రంలో ఎక్కడ చూసినా ప్రచారాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.కాగా మంగళవారం సాయంత్రంతో ప్రచారానికి తెరపడనుండగా ప్రచారాన్ని మంగళవారం రోజున పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టి నిర్వహించింది. కాగా ఈసి నిబంధనల ప్రకారం సాయంత్రం నుండిమద్య దుకాణాలు బందుకానుండడంతో పార్టీల నాయకలు ముందుగానే పెద్ద ఎత్తున మధ్యాన్ని స్టోర్ చేసినట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. రాత్రి నుండి మద్యం మత్తులో ఓటర్లను ఉంచి ప్రలోబ పెట్టి ఓట్లను రాబట్టుకునేందుకు అభ్యర్థులు నాన తంటాలు పడుతున్నారు .

# గ్రామ స్థాయి ఎన్నికలు అత్యంత కీలకం



**ప్రజాపక్షం/ములుగు:**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎటువంటి లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం గోవిందరావుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక సంస్థల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక సంస్థల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్తానిక సంస్థలు సంపత్‌రావులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బాక్సులు, పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించాలని, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నిరంతరం ఉండాలని, ప్రవేశ, నిష్కరణ ద్వారాల వద్ద క్యూలైన్ వ్యవస్థను అమలు చేయాల ని, సిసి కెమెరాల ద్వారా కార్యకలాపాలు నిరంతరం ప ర్యవేక్షించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. తాగునీరు, విశ్రాంతి గదులు, పారిశుద్ధ్య వసతులు వైద్య సౌకర్యాలు ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.తహసీల్దార్లు, ఎంపిడిఓలు,ఎంపిఒలు,సంబంధితఅధికారులు, పాల్గొన్నారు.

## ఆదరించండి నిస్వార్థంగా సేవ చేస్తా



**ప్రజాపక్షం/మహాదేవపూర్;** గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కేదారి గీతాబాయి అన్నారు.మ ంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.గెలిచిన వెంటనే గ్రామంలోని ప్రధానమైన కోతుల సమస్యను పరిశ్కరిస్తానని అన్నారు.నదీ పరీవాహక వ్యవసాయ ప్రాంతమైన మహాదేవపూర్‌లో అరేక కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని అన్నారు.ఈ ప్రాంతం గోదావరి నదీ పరీవాహక ప్రాంతం కావడం వల్ల రతులకు నీటి సౌకర్యం ఉందని అన్నారు. చిన్న కాళేశ్వరంలో భాగంగా నిర్మస్తున్న కాలువ ద్వారా రైతులకు ఎలాంటి లాభం లేదని కాలువ నిర్మాణంతో రైతు లు భూములు కోల్పోయి ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు.వ్యవసాయం ద్వారా ప్రతీ సంవత్సరం కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయని,మహారాష్ట్ర ఛత్తీస్ గడ్ రాష్ట్రాల నుండి వస్తున్న కూలీలతో క్రయవిక్రయాలు పెరిగి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని అన్నారు.గ్రామంలో డ్రైనేసీలు,రోడ్లతో పాటు వివిధ సమస్యలను గుర్తించి అనుభవజ్ఞులైన గ్రామ పెద్దల సలహాలు సూచనల మేరకు గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, నాయకుడు మనోహర్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో స్టేజ్–2 ఆర్‌ఒల పాత్ర కీలకం

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రజాపక్షం/ములుగు టౌన్:**2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న ఎన్నికల నిర్వహణలో స్టేజ్ 2 ఆర్ఓల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం ఏటూరునాగారం ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల సామాగ్రిని తనిఖీ చేశారు. అనంతరం మొదటి విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 విడతలుగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను ప్రశాంతంగా, పూర్తి పారదర్శకంగా జరపాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో పోలింగ్ ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, పంపిణీ కేంద్రం నుండి సామాగ్రి, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఎన్నికలు నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టాలని తెలిపారు. మొదట, వార్డు సభ్యుల స్థానాలకు, అనంతరం సర్పంచ్ స్థానానికి ఓట్ల లెక్కింపు చేపట్టి ఉప సర్పంచ్‌ను ఎన్నుకోవాలని వివరించారు. ఎన్నికలలో ఉపయోగించే సామాగ్రి కవర్లు, పోలింగ్ కేంద్రాలలో కుర్చీలు, వెలుతురు సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. కౌంటింగ్ ముందు పిఓ డైరీ, బ్యాలెట్ పేపర్, అకౌంట్ పేపర్ సీల్, అకౌంట్ స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ కవర్లను పరిశీలించి ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ చేపట్టాలని తెలిపారు. జోనల్ అధికారులకు సమన్వయం చేసుకుంటు ఓట్ల లెక్కింపు సమయంలో పారదర్శకంగా వ్యవహరించాలని, పోలింగ్ కేంద్రంలో శాంతిభద్రతలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, ఎంపిడిఓ, తహసీల్దారు, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలో కేరళ విషన్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఇటీవల ఖమ్మంలో జరిగిన సుమన్ షాటోకాన్ కరాటే ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలలో రెడ్ స్టార్ కుంగ్ ఫు కరాటే ఆధ్వర్యంలో కేరళ విషన్ మోడల్ స్కూల్ శాతాపురం X రోడ్ విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారని కరాటే మాస్టర్ బాలు కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కటాస్ స్పారింగ్ విభాగంలో వరుణ్‌కుమార్, హరికృష్ణ, హరిశంకర్, స్పందన, మోక్ష, రిషి బంగారు పతకాలు గెలుపొందగా, వర్షిక, అన్విత, లౌకిత, శివకేతన్, సాత్విక, స్రవంతి వెండి పతకాలు గెలుపొందారన్నారు. కరాటే మాస్టర్ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను కేరళ విజన్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సింధూ ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం లావణ్య, శ్రీనివాస్, క్రిష్‌లు అభినందించారు.